క్లుప్తంగా

ఎస్‌ఐగా ఎంపికైన అశోక్‌కు సన్మానం



అశోక్‌ను సన్మానిస్తున్న వడ్డెర్ల సంఘం నేతలు

కూడేరు: గత ఏడాది నిర్వహించిన పరీక్షల్లో ఎస్‌ఐగా ఎంపికైన బెళుగుప్ప మండలం కాలువపల్లికి చెందిన వడ్డే అశోక్‌ను కూడేరులో బుధవారం వడ్డెర్ల సంఘం ఘనంగా సన్మానించింది. కూడేరు సొసైటీ అధ్యక్షుడు గంగాధర్, రామన్న, అంజి, బూదగవి వడ్డే భీమేష్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

కళ్యాణదుర్గం: ప్రయాణికుల సమస్యలపై గురువారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్టీసీ డీఎం కె.రామచంద్ర తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలను 9959225862 నంబర్‌కు ఫోన్ చేసి వివరించాలన్నారు.

మార్మోగిన శివనామస్మరణ



శివపార్వతులకు పూజలు నిర్వహించిన దృశ్యం

కూడేరు: కూడేరులో స్వయంభుగా వెలసిన శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మాసశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జోడు లింగాలకు ఆలయ పురోహితులు శివశంకర్ శాస్త్రి, మహేష్, ప్రవీణ్ స్వాములు క్షీరాభిషేకం, రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు శివపార్వతులను దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

బొమ్మనహాళ్: కర్ణాటకలోని బళ్లారి జిల్లా రూపనగుడి గ్రామానికి చెందిన కళ్యాణకృష్ణ ముని అనే వ్యక్తి బుధవారం అక్రమంగా మద్యం తరలిస్తుండగా బొల్లనగుడ్డం చెక్‌పోస్టు వద్ద అరెస్టు చేసి 118 (90 ఎంఎల్) మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ఆంజినేయులు తెలిపారు.

రాయదుర్గం రూరల్: పట్టణంలోని కోట ఏరియాకు చెందిన తిమ్మప్ప, తిప్పమ్మ నుంచి 90 ఎంఎల్ హేవర్డ్ విస్కీ కర్ణాటక మద్యం, 10 టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ప్రసాద్ తెలిపారు.

చెక్‌పోస్టు తనిఖీ



సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఎస్పీ

విడపనకల్లు: మండల పరిధిలోని ఆంధ్రా, కర్ణాటక సరిహద్దులోని హావళిగి, విడపనకల్లు చెక్‌పోస్టులను గుంతకల్లు డీఎస్పీ నరసింగప్ప బుధవారం తనిఖీ చేశారు. కర్ణాటక నుంచి మద్యం, నగదు రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని సూచించారు. అనంతరం పాల్తూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఉరవకొండ సీఐ ప్రవీణ్‌కుమార్, పాల్తూరు ఎస్‌ఐ తిప్పయ్య నాయక్ పాల్గొన్నారు.

12న 'జగనన్న ఆరోగ్య సురక్ష'

గుమ్మఘట్ట: మండలంలోని బీటీపీ గ్రామంలో ఈనెల 12న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుమ్మఘట్ట పీహెచ్‌సీ వైద్యులు రమేష్, బాలాజీనాయక్, సీహెచ్‌ఓ మురళీధర్ తెలిపారు.

డీఏఓకు సత్కారం



ఉమామహేశ్వరమ్మను సత్కరిస్తున్న దృశ్యం

ఉరవకొండ: జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మను బుధవారం అనంతపురంలోని డీఏఓ కార్యాలయంలో జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబుళేసు ఘనంగా సన్మానించి ఉత్తమ అధికారిణి అవార్డు అందజేశారు. బెంగళూరుకు చెందిన వివేకానంద యోగా కేంద్రం కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి నిరంజన్‌గౌడ్ పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన

కళ్యాణదుర్గం రూరల్: బోరంపల్లి, చాపిరి పంచాయతీలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈఓఆర్డీ బాలాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను వినియోగించుకోవాలన్నారు. డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతమ్మ, చాపిరి సర్పంచ్ హనుమంతు, బోరంపల్లి సర్పంచ్ శోభారాణి, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: బీఎన్ హళ్లిలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు వసుంధరా దేవి మాట్లాడారు. కేంద్రం నుంచి గ్రామానికి రూ.కోటి మంజూరైందని చెప్పారు. అయితే నయాపైసా కూడా విడుదల కాలేదని సర్పంచ్ చంద్రకళ తెలిపారు. కార్యక్రమాన్ని కూడా తమ సొంత ఖర్చులతో చేపట్టామన్నారు.

క్రీడాకారుల్లో నైపుణ్యం కోసమే 'ఆడుదాం ఆంధ్రా'



కుందుర్పిలో పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు



కూడేరులో బ్యాడ్మింటన్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎంపీపీ నారాయణ రెడ్డి



బ్రహ్మసముద్రంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీ తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం: గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అనంతపురం పార్లమెంట్ సభ్యుడు, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. భైరసముద్రం -బ్రహ్మసముద్రం గ్రామాల జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. క్రీడలతో మనో ఉల్లాసంతోపాటు ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలన్నారు. ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, సీనియర్ నాయకులు కోనాపురం గంగాధరప్ప, చెలిమేపల్లి అంజినేయులు, రేవన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్ కుమార్, రైతుసంఘం మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, నారాయణపురం వెంకటేశులు, గోళ్ల సూరి, ఎమ్మెస్ రాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సభ్యుడు నజీర్, ఎర్రిస్వామి, సర్పంచ్‌లు పూజా, అంజినమ్మ, శెట్టిగారి మంజునాథ, ఎంపీటీసీలు నరసింహ, నాగలక్ష్మి, తిప్పేస్వామి పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసి జాతీయ స్థాయిలో రాణించేలా సీఎం జగనన్న ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అమలు చేశారన్నారు. కౌన్సిలర్లు గౌని లావణ్య, శారదాదేవి, సాబిరాబీ, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివ, దివాకర్, గౌని శ్రీరామిరెడ్డి, గోల్డ్ ఇస్మాయిల్, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: బొమ్మనహాళ్, గోవిందవాడలో ఆడుదాం ఆంధ్రా పోటీలు రసవత్తరంగా జరిగాయి. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని సత్తా చాటారు. విజేతలను ఎంపీడీఓ షకీలాబేగం అభినందించారు. ఈఓపీఆర్డీ విజయమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు హలీమా, భోగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: ఉరవకొండలోని ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన క్రీడా పోటీలను బీసీ వెల్ఫేర్ డీడీ, ప్రత్యేక అధికారిణి కుష్బుకొఠారి, ఎంపీపీ నరసింహులు ప్రారంభించారు. పోటీల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయికి చేరుకోవాలని సూచించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంఈఓ ఈశ్వరప్ప పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలో జరిగిన క్రికెట్ పోటీల్లో కైరేవు జట్టుపై యాటకల్లు టీమ్ గెలుపొందింది. మాకొడికి టీమ్‌పై తలపడగా బచ్చేహళ్లి జట్టు గెలుపొందింది. మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీఓ రఘురామారావు, ఎంఈఓ శ్రీధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పోస్ట్ రామకృష్ణ, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

కుందుర్పి: 16 సచివాలయాల పరిధిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన వారికి బుధవారం మండల స్థాయి పోటీలను తహసీల్దార్ విజయకుమారి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి పాల్గొన్నారు.

కంబదూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బాల్ బాడ్మింటన్ పోటీలు జరిగాయి. వైస్ ఎంపీపీ భీమేష్, ఎంపీడీఓ సుధాకర్ రాజు, పీడీలు సంజీవరాయుడు, లలితమ్మ, శివయ్య, వరలక్ష్మి, ప్రభాకర్, గీతాంజలి పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి పోటీలు జరిగాయి. ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మిత, ఎంపీడీఓ సాలమాన్, ఎంఈఓలు విజయకుమారి, బాబు, మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ అశ్వర్థ నారాయణ, కౌన్సిలర్ అర్చన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా స్ఫూర్తిని నింపే సీఎం జగన్ సందేశాన్ని విని పించి ప్రతిజ్ఞ చేశారు.

గుమ్మఘట్ట: 75వీరాపురం, గుమ్మఘట్టలో వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ పోటీలు జరగ్గా 25 క్రీడా జట్లు పాల్గొన్నాయని డీఎల్‌డీఓ శంకర్, ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. ఎంఈఓ రామచంద్ర, ఈఓఆర్డీ సురేష్‌బాబు పాల్గొన్నారు.

కూడేరు: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ నారాయణ ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపీడీఓ నాగభూషణ రెడ్డి, సర్పంచ్ లలితమ్మ, ఎంపీటీసీ సభ్యులు వెంకటలక్ష్మమ్మ, రమేష్, ఎంఈఓ చంద్రశేఖర్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, పార్టీ జిల్లా నేత విజయ భాస్కర్ రెడ్డి, ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ, పీడీలు అక్కులప్ప, అంజనాబాయిలు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని కేవీజెడ్పీ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, వాలీబాల్ పోటీలను ఉరవకొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ సుశీలమ్మ, ఎంపీపీ రమావత్‌దేవి ప్రారంభించారు. పోటీల్లో సత్తా చాటాలని క్రీడాకారులకు సూచించారు. ఎంపీడీఓ విజయలలిత, వీపీపీ తాండా సర్పంచు శివాజీనాయక్, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి సామానాయక్ పాల్గొన్నారు.



కళ్యాణదుర్గంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీఓ రాణి సుస్మిత, అధికారులు



ఉరవకొండ: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారిణి కుష్బుకొఠారి



వజ్రకరూరులో పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం



బొమ్మనహాళ్ విజేతలను అభినందిస్తున్న ఎంపీడీఓ షకీలాబేగం



గుమ్మఘట్టలో కబడ్డీ పోటీల దృశ్యం

క్లెయిములను వంద శాతం పరిష్కరించండి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణకుమారి



మాట్లాడుతున్న ఈఆర్‌ఓ కరుణకుమారి

రాయదుర్గం: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపట్టాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణకుమారి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాయదుర్గం, బొమ్మనహాళ్, కణేకల్లు, డి.హీరేహాళ్, గుమ్మఘట్ట తహసీల్దార్లు ఓబుళేషు, శ్రీనివాసులు, రజాక్, ఈశ్వరరెడ్డి, బ్రహ్మయ్య, ఈడీటీ సుజాత, పీఆర్ డీఈ రామమోహన్‌రెడ్డి, సెక్టోరియల్ సిబ్బంది, సూపర్‌వైజర్లతో బుధవారం ఆమె సమీక్ష నిర్వహించారు. సాధారణ ఎన్నికలు పూర్తయ్యే వరకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. గతేడాది డిసెంబర్ 26 నుంచి ఈ ఏడాది జనవరి 10 వరకు ఫారం-6 క్లెయిములు 17,346 వచ్చాయన్నారు. అందులో 15,711 మందికి ఓటు హక్కు కల్పించగా, 785 అర్జీలు విచారణలో ఉంచామన్నారు. ఫారం-7 క్లెయిమ్‌లు 17,445 నమోదు కాగా, 13,933 విచారణ పూర్తిచేశామన్నారు. 699 దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఫారం-8 క్లెయిమలు 21,434 నమోదుచేస్తే, 19,883కు పరిష్కారం చూపామన్నారు. మిగిలిన 886 వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించి ఈ నెల ఆఖరిలోగా వంద శాతం పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలోని 296 పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలపై దృష్టి సారించాలన్నారు. ఊరూరా ఈవీఎం, వీవీప్యాట్‌లపై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు.

మనసున్న మారాజు జగనన్న



సీఎం జగనన్న చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న వృద్ధులు

విడపనకల్లు: సీఎం జగన్ తమ పెద్దకొడుకులా ఇచ్చినమాట ప్రకారం పింఛన్లు పెంచి మూడువేల రూపాయలు ఇవ్వడం ఆనందంగా ఉందని వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. గడేకల్లు గ్రామంలో వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ బుధవారం పండుగలా జరిగింది. ఎంపీపీ కరణం పుష్పావతి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. జగన్ సీఎంగా ఉంటే పేదలకు ఎలాంటి కష్టాలు రావన్నారు. మరోమారు సీఎంగా ఎన్నిక అయ్యేలా ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలన్నారు. అనంతరం సచివాలయం ఎదుట సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచు సుశీల, ఎంపీటీసీ ఓబుళేసు, పంచాయితీ కార్యదర్శి సోమయ్య, నాయకులు ఉమాశంకర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టి కృషి



హాజరైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

- ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: సమష్టిగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో రాయదుర్గం కోటపై మరోమారు వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలని ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. కణేకల్లులోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత మెట్టు గోవింద రెడ్డి చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో మాట్లాడారు. జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ వందశాతం అమలు చేశారన్నారు. పథకాలు కొనసాగాలంటే జగనన్నే సీఎంగా ఉండాలనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు.

కుప్పంను నిర్లక్ష్యం చేసిన చంద్రబాబు

సొంత నియోజకవర్గమైన కుప్పంను మాజీ సీఎం చంద్రబాబు నిర్లక్ష్యం చేశారన్నారు. సొంత నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని వ్యక్తి రాష్ట్రాభివృద్ధి కోసం ఏమాత్రం పాటుపడుతాడో ప్రజలందరికీ తెలుసన్నారు. చంద్రబాబుతో ఎన్ని పార్టీలు జతకట్టి వచ్చినా చివరికి గెలుపు మాత్రం జగనన్నదేనన్నారు. జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యురాలు పాటిల్ నాగిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్ పర్సన్ ఉషా రాణి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కోళేకుర్తి జయరామిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్ప చౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, వై.చంద్రమోహన్‌రెడ్డి, కోళేకుర్తి సర్పంచు కె.భాస్కర్‌రెడ్డి, పులచెర్ల సర్పంచు బోయ రవి, మాజీ సర్పంచులు పాటిల్ చెన్నకేశవరెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, కురుబ లోకేష్‌గౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాటిల్ రామలింగారెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, రమణరెడ్డి, తిమ్మారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి మైనార్టీ నాయకులు మక్బూల్, టీఎస్ఎస్ రౌఫ్, అజ్మతుల్లా పాల్గొన్నారు.

మరో 30 ఏళ్లు జగనే సీఎంగా ఉండాలి

రాయదుర్గం: సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, అభివృద్ధి స్థిరంగా నిలవాలంటే 2024లోనూ వైఎస్ జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు, పార్టీ ప్రముఖులు, ముఖ్య నాయకుల ఇళ్లను బుధవారం రాత్రి ఆయన సందర్శించి వారి మద్దతు కూడగట్టారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వలీబాషా, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, పార్టీ నాయకుడు పొరాళ్ల శివ, గౌని శ్రీరామిరెడ్డితో కలసి మెట్టుగోవిందరెడ్డి మాట్లాడారు. పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేలా కృషి చేస్తున్న జగన్ మరో 30 ఏళ్ల పాటు సీఎంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. 2024లో జగన్ గెలుపు చరిత్రాత్మక అవసరమన్నారు. కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, కొంతెం దేవరాజు, నాయకులు తాళ్లకెర వీరభద్రారెడ్డి, మైనార్టీ నాయకులు డి హీరేహాళ్ రహంతుల్లా, గోల్డ్ ఇస్మాయిల్, గౌని రామిరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ నిజామ్ పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

- ఆత్మీయ సమావేశంలో కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య



మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని కళ్యాణదుర్గం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ వైఎస్ఆర్, డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బ్రహ్మసముద్రం సర్పంచ్ తోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ తనపై నమ్మకం ఉంచి కళ్యాణదుర్గం సమన్వయ కర్తగా నియమించారన్నారు. కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని, అందరం సమష్టిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేద్దామన్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్, సీనియర్ నాయకులు గంగాధర, చెలిమేపల్లి అంజనేయులు, దోణస్వామి, రేవణ్ణ, నాయకులు నారాయణ పురం వెంకటేశులు, గోళ్లసూరి, ఎమ్మెస్ రాయుడు, రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిన్నా మల్లి, లక్ష్మణ, మాజీ ఎంపీటీసీలు లోకేష్, తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లమ్మ దేవికి పూజలు

బ్రహ్మసముద్రం : ముప్పలకుంట గ్రామంలో వెలసిన గ్రామ దేవత నల్లమ్మ దేవి ఆలయాన్ని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య బుధవారం సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో రికార్డులను పరిశీలించారు. శిథిలా వ్యవస్థలో ఉన్న గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు.

ఆర్డీఓను కలిసిన ఎంపీ

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మితతో కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో భేటీ అయ్యారు. భైరవానితిప్ప ప్రాజెక్టుకు భూసేకరణ, పరిహారం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో పార్కుల ఏర్పాటు, పార్కింగ్ సౌకర్యంపై ఆరా తీశారు. నూతన మార్కెట్ యార్డు కాంప్లెక్స్ నిర్మాణంపై అడిగి తెలుసుకున్నారు. ఎంపీ తన దృష్టికి తెచ్చిన అంశాల అమలుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ తెలిపారు.



హాజరైన నాయకులు,కార్యకర్తలు

సంక్షిప్త సమాచారం

ప్రగతి కుబేర్ పథకాన్ని వినియోగించుకోండి

కూడేరు: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అమలు చేసే ప్రగతి కుబేర్ పథకాన్ని వినియోగించుకోవాలని ఆ బ్యాంకు కూడేరు ఏపీజీబీ మేనేజర్ రమణమ్మ బుధవారం తెలిపారు. 444 రోజులు పథకం కింద గరిష్టంగా 8.30 శాతం వడ్డీ వర్తిస్తుందన్నారు. సాధారణ సిటిజన్స్‌కు వడ్డీ 7.5శాతం, సాధారణ మహిళా సిటిజన్స్‌కు 7.55 శాతం, సీనియర్ సిటిజన్స్‌కు 8 శాతం, సీనియర్ మహిళా సిటిజన్స్ 8.05 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్స్‌కు 8.25 శాతం, సూపర్ మహిళా సీనియర్ సిటిజన్స్‌కు 8.30 శాతం వడ్డీ వర్తిస్తుందని ఆమె తెలిపారు.

నేడు వడ్డే ఓబన్న జయంతి

రాయదుర్గంటౌన్: రాయదుర్గం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో గురువారం వడ్డే ఓబన్న 217వ జయంతిని నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని వడ్డే కాలనీలోని శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్దకు వడ్డెర్లంతా హాజరుకావాలన్నారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు.

రేపు ముగ్గుల పోటీలు

కంబదూరు: సంక్రాంతిని పురస్కరించుకొని ఈనెల 12న మండల కేంద్రంలోని శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీ కమలం మల్లేశ్వరస్వామి యూత్ నాయకులు బుధవారం తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు. వివరాలకు 9182137548, 6301639003 నంబర్లలో సంప్రదించాలన్నారు.

వలసలు వెళ్లకుండా 'ఉపాధి' పనులు

కుందుర్పి: గామాల్లో కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించి వలసలకు అడ్డుకట్ట వేయాలని ఉపాధి హామీ ఏపీడీ రమేష్ నాయక్ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆయన ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 36వేల మందికి జాబ్‌కార్డులు ఉండగా ప్రస్తుతం 6124మంది కూలీలు ఉపాధి పనులకు వెళుతున్నారని ఆసంఖ్యను మరింత పెంచి పనులు అడిగిన వెంటనే పని చూపాలన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఉపాధి హామీ పథకం కింద 50 చొప్పున పశువుల షెడ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు పశువైద్యశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, ఏపీఓ ఓబిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పశువుల షెడ్లకు దరఖాస్తులు

కళ్యాణదుర్గం రూరల్: పశువుల షెడ్ల నిర్మాణం కోసం రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏడీఏ శ్రీనివాస్ గుప్తా బుధవారం తెలిపారు. రెండు పశువులు ఉన్నవారికి రూ.లక్ష, నాలుగు పశువులు ఉన్న వారికి రూ.1,50 లక్షలు, ఆరు పశువులు ఉన్న వారికి రూ. 1.80 లక్షలు మంజూరు చేస్తారన్నారు. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులు మాత్రమే అర్హులన్నారు. వివరాలకు ఆర్‌బీకే సెంటర్‌లో సంప్రదించాలన్నారు.

రైతు సంఘం కార్యవర్గ సభ్యుడిగా గోపాల్



కూడేరు: ఏపీ రైతు సంఘం(సీపీఐ)రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా కూడేరు మండల పరిధిలోని కొర్రకోడుకు చెందిన గోపాల్ ఎంపికయ్యారు. రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

బైక్ అదుపు తప్పి ఇద్దరికి గాయాలు

శెట్టూరు: మండలంలోని కర్ణాటక సరిహద్దు..బండేమారెమ్మ ఆలయం సమీపంలో బుధవారం రాత్రి బైక్ అదుపు తప్పి మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్, మంజునాథ గాయపడ్డారు. వీరిని ఆసుపత్రికి తరలించారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే సీఎం ఆకాంక్ష



వైద్య చికిత్సలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప పేర్కొన్నారు. రెండో విడత ఆరోగ్య సురక్షలో భాగంగా పట్టణంలోని భంభం స్వామి లేఅవుట్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 మెగా వైద్య శిబిరాన్ని చైర్‌పర్సన్ ప్రారంభించారు. అనంతరం వైద్యులు రోగులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వలిబాషా, మేనేజర్ ప్రసాద్, వార్డు కౌన్సిలర్లు గౌని లావణ్య, శారదాదేవి, సాబిరాబీ, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, భీమనపల్లి దివాకర్, గౌని శ్రీరామిరెడ్డి, గోల్డ్ ఇస్మాయిల్, గోనబావి నిజాముద్దీన్ పాల్గొన్నారు.